పాముకాటుతో చిన్నారి మృతి

తొండ్రు వైష్ణవి(ఫైల్)

కౌడిపల్లి, ఆగస్టు 24: పాముకాటుతో చిన్నారి మృతి చెందిన ఘటన కౌడిపల్లి మండలం వెంకటాపూర్ (బి) గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబీకుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తొండ్రు వైష్ణవి(12) రాత్రి భోజనం చేసి ఇంట్లో పడుకున్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయానికి చిన్నారి లేచి కుడికాలు, ఎడమ చేతికి ఏదో కరిచిందని పక్కనే ఉన్న తల్లికి చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు లేచి చూడగా పడుకున్న పక్కనే పాము కనిపించింది. దీంతో దాన్ని చంపేశారు. చిన్నారిని చికిత్స నిమిత్తం మెదక్ దవాఖానకు తరలించారు. శనివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో చిన్నారి మృతిచెందింది. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకున్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

నిజాంపేట,ఆగస్టు 24: మండలంలోని నస్కల్‌లో పంచాయతీ బోరు మోటర్‌కు విద్యుత్ కనెక్షన్‌తో పాటు విద్యుత్ స్తంభాలను మాజీ ఎంపీపీ సిద్ధిరాములు ఏర్పాటు చేయించారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు మాజీ ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు.

సబ్ జైల్‌ను తనిఖీ చేసిన జిల్లా జడ్జి

మెదక్ అర్బన్, ఆగస్టు 24: నిందితులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని జిల్లా సినియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని సబ్ జైల్‌ను జిల్లా సీనియర్ జడ్జి న్యాయమూర్తి జితేందర్ తనిఖీ చేశారు. జైల్‌లోని ఖైదీల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

కుర్ర అశోక్ (ఫైల్)

చేగుంట, ఆగస్టు 24: అదృశ్యమైన వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వడియారంలో శనివారం జరిగింది. చేగుంట పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కుర్ర అశోక్ (35)కూలీ పనిచేస్తూ జీవిస్తున్నాడు. మూడు రోజుల క్రితం అదృశ్యమైనట్లు చేగుంట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మద్యం మత్తులో గ్రామ శివారులోని చర్చి కంపౌండ్‌గోడకు తగిలి మృతి చెంది ఉంటాడాని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి భార్య నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై బాల్‌రాజు తెలిపారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

రాజమల్లు

చిన్నశంకరంపేట, ఆగస్టు 24: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు మడూరు జడ్పీహెచ్ఎస్‌లో తొమ్మిదో తగరతి విద్యార్థి రాజమల్లు ఎంపిక అయినట్లు హెచ్ఎం రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చేగుంటలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో రాజమల్లు అత్యుత్తమ ప్రతిభను కనబరచాడన్నారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లోనూ పాల్గొండుండని ఆయన తెలిపారు. టీచర్లను నరేశ్, రాజమల్లును ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

గుర్తు తెలియని మహిళ మృతి

వెల్దుర్తి, ఆగస్టు 24: బస్టాండ్‌లో ఉంటూ భిక్షాటన చేస్తూ జీవిస్తున్న గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు ఏఎస్సై లయక్ అలీ తెలిపారు. మండలంలోని మంగళపర్తి బస్టాండ్‌లో ఉంటూ ప్రయాణికులు, గ్రామస్తులు అందించే ఆహారాన్ని తింటూ జీవనం సాగించేది. గుర్తు తెలియని మహిళ శనివారం మృతి చెందినట్లు వచ్చిన సమాచారం మేరకు వెళ్లి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఏఎస్సై తెలిపారు.

ఓటర్ల వివరాలు నమోదు చేయాలి

చిలిపిచెడ్, ఆగస్టు 24: మండలంలోని ఆయా గ్రామాల్లో ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో వార్డుల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఎంపీవో శరత్‌రెడ్డి,ఆయా గ్రామాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

కార్యదర్శిలతో ఎంపీడీవో సమీక్ష

రామాయంపేట: కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టికొట్టి సంబురాలు చేసుకుంటున్న మంజీరా విద్యార్థులు

తూప్రాన్ పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్‌లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

చేగుంట: బ్రిలియంట్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టిమి వేడుకలో విద్యార్థులు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

మెదక్‌రూరల్: మంబోజిపల్లి గీతాపాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మెదక్ మున్సిపాలిటీ/రామాయంపేట/మెదక్‌రూరల్/నిజాంపేట/వెల్దుర్తి/చేగుంట/తూప్రాన్, ఆగస్టు24: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వైభవంగా జరుపుకొన్నారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో ఆటలాడరు. ఉట్టికొట్టి సంబురాలు జరుపుకొన్నారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు వేయించి కోలాటం ఆటపాటలతో అలరించారు. చిన్నారుల వేషధారణలు అందర్ని ఆకట్టుకున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులతో నాటకాలు ప్రదర్శింపజేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

మెదక్ మున్సిపాలిటీ: శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

తూప్రాన్/మనోహరాబాద్: శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో విద్యార్థులు

వెల్దుర్తిలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాఠశాలల విద్యార్థులు, చిన్నారులు

నిజాంపేట: చల్మెడ పాఠశాలలో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలతో విద్యార్థులు

చాకరిమెట్లలో భక్తుల పూజలు

శివ్వంపేట, ఆగస్టు 24: చిన్నగొట్టిముక్ల పంచాయతీలోని చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకుడు దేవదత్తుశర్మ ఆధ్వర్యంలో చందనాభిషేకం, సత్య నారాయణ స్వామి వ్రతాలు, అర్చనలు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఆలయ ఈవో సార శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున మండల ప్రత్యేక అధికారి నీలిమ

చిన్నశంకరంపేట, ఆగస్టు 24: గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, పారిశుధ్యంపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారిణి నీలిమ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం చిన్నశంకరంపేటలో పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎంపీవో గిరిజ, పంచాయతీ కార్యదర్శులు, మిషన్‌భగీరథ అధికారులు పాల్గొన్నారు.

బగలాముఖి ఆలయంలో అస్సాం పూజారులు



శివ్వంపేట, ఆగస్టు 24: శివ్వంపేటలో కొలువుదీరిన బగలాముఖి శక్తిపీఠంలో అస్సాంలోని అతిపురాతన ప్రసిద్ధ శక్తిపీఠం కామాఖ్య దేవి ఆలయ ప్రధానార్చకులు కర్మజిత్, నవజీత్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఉపాసకుడు, బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారి విశిష్టతను వారికి వివరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. బగలాముఖి శక్తిపీఠాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, త్వరలోనే మళ్లీ కుటుంబ సమేతంగా వస్తామని అస్సాం పూజారులు చెప్పారు.



శివ్వంపేట, ఆగస్టు 24 : మండలంలోని మల్లుపల్లి తండాకు చెందిన కెతావత్ సునీత అనారోగ్యంతో బాధపడుతున్నన్నది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ దవాఖానలో చికిత్స కోసం ఎల్ఓసీ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి రూ.2లక్షల50వేల మంజూరయ్యాయి. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.

బీవీఆర్ఐటీలో ఘనంగా స్నాతకోత్సవం


మెరిట్ అవార్డును అందజేస్తున్న బిట్స్‌పిలాని హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ముఖర్జీ

నర్సాపూర్, ఆగస్టు 24: నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో గ్రాడ్యూయేషన్ స్నాతకోత్సవాన్ని శనివారం నిర్వహించారు. 2020-24 సంవత్సరానికి చెందిన బీ.టెక్ పూర్తి చేసిన విద్యార్థులకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిట్స్‌పిలాని హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా.సౌమ్యా ముఖర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ ఇంటర్ డిసిప్లినరీ కోర్సులతో చాలా లాభాలున్నాయన్నారు. బయో మెడికల్ ఇంజినీరింగ్ ద్వారా మానవ హృద్రోగ ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు చూపిస్తుందన్నారు. విద్యార్థులు తమ సొంత ఈమేజ్ ద్వారా మంచి అలవాట్లతో, స్కిల్స్, పని అనుభవం, భావ వ్యక్తీకరణ, పఠనాశక్తిని పెంపొందించుకుని పాజిటీవ్ వైబ్రేషన్‌తో ముందుకు నడవాలని విష్ణు విద్యా సంస్థల సెక్రటరీ ఆదిత్య విస్సం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రవిచంద్రన్, ప్రిన్సిపాల్ డా.సంజయ్‌దూబే, డైరెక్టర్ డా.లక్ష్మీ ప్రసాద్, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, అశోక్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

చిలుముల కిషన్‌రెడ్డికి ఘన నివాళి


చిలుముల కిషన్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి

కౌడిపల్లి, ఆగస్టు 24:కౌడిపల్లిలోని చిలుముల కిషన్‌రెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. అనంతరం కిషన్‌రెడ్డి స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతు కిషన్‌రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సునీతారెడ్డి, చిలిపిచెడ్ మాజీ జడ్పీటీసీ శేషసాయిరెడ్డి, జిల్లా నాయకుడు చంద్రం కృష్ణాగౌడ్, సుజాత, కరుణాకర్‌రెడ్డి, మణిదీప్,శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

నేర నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి

- తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి
- ఇద్దరు దొంగల అరెస్ట్, బంగారం, వెండి, నగదు స్వాధీనం

తూప్రాన్/మనోహరాబాద్, ఆగస్టు 24: తూప్రాన్ డివిజన్ పరిధిలో నేర నియంత్రణకు ప్రత్యేకంగా దృష్టి సారించామని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి అన్నారు. తూప్రాన్, మనోహరాబాద్, మేడ్చల్ మండలాల్లో పలు చోరీలకు పాల్పడి, తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు దొంగలను వలపన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్‌రెడ్డి శనివారం రాత్రి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. తూప్రాన్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 35 హెచ్ 0622 నంబర్ వాహనంపై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని పట్టుకుని విచారించారు. ఇందులో భాగంగా తూప్రాన్ మండలంలోని నాగులపల్లి, మనోహరాబాద్ మండలం జీడిపల్లి, మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం ఐదు దొంగతనాలకు పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారన్నారు. నిందితులు మెదక్ జిల్లా హవేళీఘనాపూర్ మండలం ముత్తిపల్లి గ్రామానికి చెందిన గోకన్ విష్ణువర్ధన్‌రెడ్డి, చలిపేట్‌భూపతిపూర్‌కు చెందిన మరాటి ప్రశాంత్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి సుమారు ఆరున్నర తులాల బంగారు ఆభరణాలు, 43 తులాల వెండి, రూ. 20 వేల నగదు, యాక్టీవా ద్విచక్ర వాహనం, దోపిడీకి ఉపయోగించిన ఇనుపరాడ్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు గోవర్ధన్, సోమగారి కృష్ణ, వెంకట్‌ను డీఎస్పీ అభినందించారు. సమావేశంలో సీఐ రంగాకృష్ణా, ఎస్సై శివానందం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి

తూప్రాన్ పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి, నగదు


వివాహ వేడుకల్లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

వివాహ వేడుకలో ఎమ్మెల్యే హరీశ్‌రావు

చేగుంట, ఆగస్టు 24: నార్సింగి మాజీ జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి కుమారుడు ఆదిత్యారెడ్డి, డాక్టర్ శ్రేయ వివాహ వేడుకలు జూబ్లీహిల్స్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్‌లో శనివారం జరిగాయి. వేడుకల్లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దంపతులు, దేవేందర్ రెడ్డి, తొగుట, దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, రణం శ్రీనివాస్, కర్నాల్‌పల్లి ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ రాములుగౌడ్, యాదగిరిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


వివాహ వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దంపతులు తదితరులు

ఆలయాలకు ప్రభుత్వం పెద్దపీట

వేంకటేశ్వర, నగరేశ్వరాలయాల్లో ఎమ్మెల్యే రోహిత్‌రావు పూజలు

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కోమటిపల్లి గ్రామస్తులు

రామాయంపేట, ఆగస్టు 24: ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని వేంకటేశ్వర, నగరేశ్వర, వైశ్యభవన్‌లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. కోమటిపల్లి గ్రామస్తుల కోరిక మేరకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. టీపీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు, రాంచందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చిలిపిచెడ్, ఆగస్టు 24: వాహనదారులు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై బి.యాదగిరి తెలిపారు. శనివారం చండూర్ చౌరస్తాలో ఎస్సీ ఆదేశాల మేరకు ఎస్సై, సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాల్లో మత్తు పదార్థాలు తరలించవద్దన్నారు. ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనరులకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు.

సివిల్ సప్లయ్ జిల్లా అధికారిగా సురేశ్‌రెడ్డి

డీఎస్వో సురేశ్‌రెడ్డిని కలిసిన రేషన్ డీలర్లు

మెదక్, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): సివిల్ సప్లయ్ జిల్లా అధికారిగా సురేశ్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ డీఎస్వోగా పనిచేసిన ఆయన మెదక్‌కు బదిలీపై వచ్చారు. జిల్లాలో పౌర సరఫరాల శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. జిల్లాలోని ప్రతీ రేషన్ షాపులను త్వరలోనే తనిఖీ చేస్తామన్నారు.

నూతన డీఎస్వోను కలిసిన రేషన్ డీలర్లు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 24: నూతన డీఎస్వో సురేశ్‌రెడ్డిని రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు ప్రకాశ్, కృష్ణా మూర్తి, నవీన్, సుధాకర్ ఉన్నారు.

పంట రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు.

చిన్నశంకరంపేట, ఆగస్టు 24: ప్రభుత్వం అందిస్తున్న రూ.2 లక్షల పంట రుణమాఫీ కాని రైతుల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏవో లక్ష్మీప్రవీణ్ తెలిపారు. శనివారం చిన్నశంకరంపేటలోని రైతు వేదిక భవనంలో దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన రైతులకు రుణమాఫీ డబ్బులు తప్పకుండా జమ అవుతాయని, ఎవరూ అధైర్య పడవద్దన్నారు. రుణమాఫీ పొందిన రైతులు తిరిగి పంట రుణాలను తీసుకోవాలని బ్యాంకు సిబ్బంది ఇబ్బంది పెడితే ఫిర్యాదు చేయాలన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు కుర్చీల వితరణ

శివ్వంపేట, ఆగస్టు 24: మండలంలోని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా కూతురు ఆరా ధ్య పుట్టిన రోజు సందర్భంగా పీఎంజీయు వసేన సభ్యులు శనివారం శివ్వంపేట అంగన్‌వాడీ కేంద్రంలో కుర్చీలు, ఫర్నిచర్ అందజేశారు. దొంతి గ్రామంలో యాదమ్మ-నర్సింలు కూతురు వివాహానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు విరాళం

నిజాంపేట, ఆగస్టు24: నిజాంపేటలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్‌కు దాతలు సహాయం అందిస్తున్నారన్నారు. ఈ మేరకు శనివారం ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జాదవ్ వినోద్‌రావు తనవంతుగా రూ.5021 విరాళం అందించారు. టీం సభ్యులు పంజా శ్రీనివాస్, వినయ్‌కుమార్, మహేశ్ తదితరులు ఉన్నారు.

చేగుంట, ఆగస్టు 24: చేగుంటలోని గడ్డమీది లక్ష్మి అనార్యోంగతో ఇటీవల మృతి చెందింది. ఎస్సీ కాలనీకి చెందిర ఎర్ర లచ్చవ్వ, ఎర్ర దుర్గయ్య మృతి చెందారు. వారి కుటుంబాలను వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పరంజ్యోతి పరామర్శించి దశదినకర్మ కోసం మూడు కుటుంబాలకు క్వింటల్ చొప్పున బియ్యం, నగదును అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.

NT- 332617

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.